
# తూహై మేరీ మోహిని

అను ఆత్మకథ

కవన శర్మ



**మా** ఆవిడ విజయలక్ష్మికి ఈ మధ్యన అంటే ఓ పాతికేళ్లుగా నేను తనని ప్రేమించటం లేదన్న అపోహ కలిగిందన్న విషయం రూఢిగా తెలిసినా దానికి కారణం లేదని నేను పట్టించుకోలేదు. కాని ఆవిడ ఇరుగన్నయల దగ్గర పొరుగు వదినల దగ్గర చెప్పుకొని కన్నీళ్లు పెట్టుకొంటోందని తెలిశాక కొందరికైనా నా సైడాఫ్ ది స్టోరీ చెప్పుకోవాలనిపించి ఈ నాలుగు మాటలూ చెప్తున్నాను. మీరూ విసుక్కోకుండా వింటారని ఆశిస్తున్నాను.

మాది ప్రేమ వివాహం. పెళ్ళి నాటికి తను సెంట్ థెరిసా కాలేజీలోను, నేను ఐ.ఐ.యస్సీ లోను నాలుగు రాళ్లు తెచ్చుకొంటున్నాం. మా తల్లిదండ్రులు తెలుగు సినిమాల్లోని సాధారణపు తల్లిదండ్రుల్లాగా మా ప్రేమకి ఏ అవరోధాలు కల్పించకుండా మా ఖర్మకి మమ్మల్ని వదిలేసి సరేనని నాలుగు అక్షింతలు జల్లి ఊరుకొన్నారు. ప్రేమ వివాహాల విషయంలో ఓ చిన్న ఇబ్బందేమిటంటే మన కర్మకి మరెవరూ బాధ్యులు కారు. పూర్తి బాధ్యత మనదే! అంటే నాదే!

పెళ్ళాం వెనకాతల కూరల సంచీ మోసుకొని 'పోగాలం' దాపురించినవాడు మాత్రమే ప్రేమించి పెళ్లి చేసుకుంటాడని నా స్నేహితుడు 'ఇప్పటికీ బ్రహ్మచారి' అయినవాడు అయిన కొచ్చెర్లకోట లక్ష్మీనారాయణ మొత్తుకున్నాడు. నేను మిత్రుని వాక్యం వినలేదు. విజయలక్ష్మికి నేను 'ఐ లవ్ యూ' చెప్పి (అని చెప్పి - అని వుండాలనుకొంటాను) ఆమె 'యస్' చెప్పినప్పటినుంచీ నేను బీచ్‌లో అరుంధతుల్ని చూడటం మానేశాను. దీపాలు నిర్వాణం చెందేటప్పుడు మూర్కొనటానికి మానడానికి గంధంవుండటం మానేసి చాలారోజులైంది. పూర్తిగా నాకు అకాలం దాపురించి పెళ్లి చేసుకొన్నాను. పెళ్లయినప్పటినుంచీ బెంగుళూరు నీళ్లే గంగని మా ఆవిడే రంభని నమ్మి ప్రేమిస్తూనే వున్నాను. పెళ్లాన్నే ప్రియురాలిగా చూసుకోవాలన్న

జ్ఞానం నాకు పెళ్లి కాకముందే కలిగింది. అదెలా కల్గిందో మీకు చెప్పాలి కదా!

ఆ జ్ఞానం నాకు శాంతారామ్ కలిగించాడు. ఆయన నా బంధువు కాదు. ఓ సినిమా వాడు. ఆయన నౌరంగ్ అనే సినిమా తీశాడు. అది నేను మా దొడ్డమ్మగారి ఊరైన మండపేటలో మా తమ్ముడు శిష్ట్లా వెంకటప్రసాద్‌తో చూశాను. నేను చెప్పింది అబద్ధం అని మీరనుకుంటే వాడు ప్రొఫెసర్ ఆఫ్ మెడిసిన్‌గా ఆంధ్రాలో పనిచేస్తున్నాడు. వెరిఫై చేసుకోండి. ఇది చరిత్ర కనక సాక్ష్యాధారాలు ఇస్తూపోతాను. సాక్షులు ఇందులో అబద్ధాలు అతిశయోక్తులూ వున్నాయని అంటే ఆ పాపం వాళ్లదే! నేనే పాపం ఎరగను.

ఆరోజుల్లో మండపేట సినిమా హాళ్లలో ఓ సౌలభ్యం వుండేది. అక్కడ పావలా పరక గేటు దగ్గర నిలబడి ఒక ద్విభాషా పండితుడు, హిందీ కథని తెలుగులో చెప్పేవాడు. అతడు 'ప్రేమనగా రెండు హృదయాలు ఓ పంథాలో నడుచుట' లాంటి నిర్వచనాల తోపాటు సినిమాని వ్యాఖ్యానించగల భాష్యకారుడు. ఆరోజుల్లో నౌరంగ్ సినిమాకి నిలబడ్డ భాష్యకారుడు పేట్రేగి మరీ వ్యాఖ్యానించసాగాడు.

"మన హీరో ఇప్పుడు వంట చేస్తున్న భార్యలో అందాలు గమనిస్తున్నాడు. భర్తలకి భార్యే ప్రియురాలుగా వుండాలన్న సందేశంతో ఈ సినిమా తీశాడు శాంతారామ్" అతని కంఠం కంచులా మోగింది. నాకు అతను చెప్పింది చాలా నచ్చింది. కాని ఆ సందేశం మండపేట సంస్కృతిని వంటపట్టించుకొన్న ఓ పెద్దమనిషికి నచ్చక "నోర్ముయ్యెహే! ఫామిలీసున్నాయి హాల్లో" అన్నాడు. ఆ పెద్దమనిషి యొక్క ఫామిలీస్ ఆ సందేశాన్ని సీరియస్‌గా తీసుకుని అతగాడ్ని ఆ తరువాత ఏం ఇబ్బందిపెట్టారో నాకైతే తెలియదు కాని నేను మాత్రం దాన్ని సీరియస్‌గానే తీసుకున్నాను. కాని నా భార్యని సంతోషపెట్టలేకపోయాననిపిస్తోంది.

ఆ సినిమా చూసొచ్చిన రాత్రి మా తమ్ముడు, 'ఆ సందేశం పూర్తిగా రైటు కాదు. భార్యని ప్రియురాల్లా చూసుకోవటంకంటే ముఖ్యమైనది, ఆమెను తనే ప్రియురాలు కూడాను అని నమ్మించటం' అన్నాడు. వాడికప్పుడు పదిహేనేళ్లు. వాడిది కనక కంఠం.

"ఎందుకల్లా అంటున్నావ్?" అని అడిగాను.

"మహీపాల్ సంధ్యలోనే ప్రియురాల్ని చూసుకొన్నా హీరోయిన్ నమ్మలేదు. ఆఖరికి చివరి సీన్‌లో జమునా నువ్వే నా మేరీవి నా మోహినివి అని గొంతు చించుకుని పాడాల్సి వచ్చింది. అంటే నమ్మించటంలో హీరో ఫెయిల్ అయ్యాడు" అన్నాడు ప్రసాద్.

ఆ జ్ఞానంతో వాడీరోజుకీ సుఖంగా సంసారం చేసుకొంటుంటే నేను ఇరుగువారు పొరుగువారు పెట్టే నాలుగు పరకలూ నముల్తున్నాను.

నేను యుక్తవయస్కుడనైనప్పటి నుంచి కులమింటి కోతిని చేసుకోవాలని అనుకోలేదు కాని చదువుకొన్నదాన్ని పెళ్లాడాలనుకొన్నాను. పెళ్లికి ముందు నేను ఆంధ్రా యూనివర్సిటీలో కొద్దిరోజులు లెక్చరర్‌గా పనిచేశాను. ఆరోజుల్లో విద్యార్థులు నా గెటప్ చూసి నాకు చదువుల్రావ్ అని పేరు పెట్టారు. చదువుల్రావు ప్రేయసి జయశ్రీ. బాటనీ స్టూడెంట్ చీరలకి మాచ్ అయ్యే పుస్తకాలు మోస్తూ చదువుకుంటూ వుంటుంది.

అందుకని మా విద్యార్థులు నాకు బాటనీ డిపార్ట్‌మెంట్ దగ్గర కన్యాలాభ సూచనలుంటాయని సూచించారు. నాకూ ఓ చిన్న ఆశపుట్టి ఆ డిపార్ట్‌మెంట్ చుట్టూ మేస్టర్లు తిరగ్గలిగినంత డిగ్నిటీతో తిరుగుతుంటే నాక్కాబోయే మా ఆవిడ కనిపించింది. వాళ్లక్క ఆమెను 'జయా' అని పిలుస్తుంటే, ఎవరా జయా అని నేను ఆగి చూస్తే ముద్దబంతిపువ్వులా బొద్దుగాను, రెండు జడల సీతలాగా రెండు జడల తోను కనిపించింది.

తరువాత ఆ పిల్లకి నా సహాధ్యాయి, లైబ్రరీ అసిస్టెంటూ అయిన జగ్గారావు (మూడో సాక్షి) పుస్తకాలిస్తూ వుండగా చూసి, అతని సహాయంతో ఆమె పూర్తిపేరు నండూరి విజయలక్ష్మి అని గ్రహించాను. లక్ష్మి అంటే శ్రీ కదా! అంతకుమించి ఆమె నండూరి వారి ఆడపడుచు! ఆమెను పెళ్లి చేసుకుంటే నేనూ, నండూరి వారి అల్లుళ్లయిన ముళ్లపూడి తదితరుల పట్టికలో చేరిపోతానని కాలం కలిసివస్తే ఓ పెద్ద హాస్యరచయితనైపోవచ్చునని కలలు కంటూ ఓ యేడాది తరువాత ధైర్యంగా "పిల్లా! పిల్లా రా! పెళ్లి చేసుకో!" అన్నాను బతిమాలుతూ.

నేను తనని ఒప్పించడానికి పెద్ద కష్టపడలేదు. కష్టాలన్నీ తను ఒప్పుకొని పెళ్లాడేకే పడ్డాను.

పెళ్లనేది ఒక మాటలా కనిపిస్తుంది కాని అది ఓ పెద్ద సెంటెన్స్ (శిక్ష) అని బీనాదేవుడు అనేవారుట. అది నిజమే సుమండీ.

పెళ్ళయ్యాక సాధారణంగా పెళ్లాలు మొగుడ్ని 'మీరు పెళ్లి కాకముందు నన్ను కాక మరెవర్నైనా ప్రేమించారా?' అని అడగడం కదా సాంప్రదాయం. కాని మా ఆవిడ నన్నలా అడగలేదు. ఆమెకు సంప్రదాయం మీద గౌరవం లేదు.

"మిమ్మల్ని నేను కాక, పెళ్ళికాకముందు ఇంకెవరైనా ప్రేమించారా!" అని అడిగింది.

ఎవరి చేతిలోనో దెబ్బల్తిన్న కాకరాల రంగుల రాట్నం సినిమాలో పోలీసుల్తో ఏమంటాడు "మోటార్ సైకిల్మీన్నుంచి పడిపోయాను" అంటాడు. ఎవరో తన్నారంటే అవమానం కాదేటి మరి.

నిజానికి నన్ను మా ఆవిడ తప్ప ఎవరూ ప్రేమించలేదు. నిజానికి ఆవిడ కూడా నా ప్రపోజల్‌కి 'యస్' అంది కాని ప్రేమించిందో లేదో ఇప్పటికీ తెలియదు. ఏదో ఒక రాయితో పళ్లూడకొట్టుకోక తప్పదన్న స్త్రీ సహజమైన తెలివి, స్పృహ వుండి వుండవచ్చు కదా తను యస్సనడంలో. తనకి బుస్సనడం కూడా వచ్చునని నాకు తరువాత తెలిసింది.

నిజానికి నన్ను మా ఆవిడ తప్ప ఎవరూ ప్రేమించలేదు. నిజానికి ఆవిడ కూడా నా ప్రపోజల్‌కి 'యస్' అంది కాని ప్రేమించిందో లేదో ఇప్పటికీ తెలియదు. ఏదో ఒక రాయితో పళ్లూడకొట్టుకోక తప్పదన్న స్త్రీ సహజమైన తెలివి, స్పృహ వుండి వుండవచ్చు కదా తను యస్సనడంలో. తనకి బుస్సనడం కూడా వచ్చునని నాకు తరువాత తెలిసింది.

ఇంతకూ తనల్లా అడగ్గానే 'లేదు' అని చెప్పటం నాకు చచ్చే అవమానంగా తోచింది. కాస్సేపు లెక్కపెట్టినట్టు నటించి

"పదిహేడు మంది" అన్నాను. తను వెంటనే,

"ఎవరుట?" అని అడిగింది. ఏం చెప్పను? ఎవరని చెప్పను? పాత పాట గుర్తుకు వచ్చింది, ఎవరైతేనేం ప్రేమించటానికి అంటూ. ఆ పేర్లు చెప్పాను.

"సరోజ గిరిజ జలజ వనజ, మాలతి మాధవి" అంటూ

"ఇంకా పదకొండుమంది మిగిలిపోయారు!" అంది వేళ్లు ముడుస్తూ లెక్కపెడ్తున్న బాటనీ ఎమ్మెస్సీ. లెక్కల దగ్గరికి వచ్చేసరికి ఎలిమెంట్రీ స్కూలు పద్ధతుల్నే ఎంతో గౌరవంగా ఫాలో అవుతూ వుంటుంది ఆమె. ఇరవై మించి గణించటం తనకి కష్టం.

"ఉమాదేవి, రమాదేవి, భారతీదేవి - ఇంకా ఎన్ని మిగిలాయి. ఎనిమిది కదా! ఉషా, సంధ్యా, ఛాయా, రజని, నీరజ - ఇంకా మూడు కదా! గీత, సంగీత, రాధ - అమ్మయ్య పదిహేడూ గుర్తున్నాయి" అని బొంకాను.

నేను బొంకితే మాత్రం రాజకీయ నాయకుల్లా యమా బొంకుతాను.

"వీళ్ళలో ఒకళ్లూ మీకు నచ్చలేదా?"

"లేదు"

మా ఆవిడ నమ్మినట్టు లేదు. నచ్చినట్టూ కూడా లేదు.

"బహుశహా మీరే వాళ్లని ప్రేమించి వుంటారు. వాళ్లు తెలివైనవాళ్లు కనక నో అని వుంటారు. నేనే వెర్రిబాగుల్దాన్ని. అందరూ వద్దన్న మిమ్మల్ని తొందరపడి మెడకు తగిలించుకొన్నాను" అంటూ నాకేసి అందరూ ఏరుకోగా మిగిలిపోయిన ఓ పుచ్చు వంకాయని చూసినట్టు ఓ లుక్ వేసుకొంది.

ఓరోజున నేను ఏమరపాటుగా వున్నప్పుడు మా ఆవిడ - "ఏమండీ మాలతంటే ఎవరండీ" అంది.

"పాతాళభైరవిలో హీరోయిన్" అని చెప్పాను.

"సంధ్య?"

"మాయాబజార్‌లో ఎన్టీరామారావు భార్య.

"వాళ్ళా మిమ్మల్ని ప్రేమించినదీ?" అని అడిగింది మా ఆవిడ కోపంగా.

"ఛీ తప్పు! వాళ్ళంతా నాకంటే ముందే పుట్టిన ఇల్లాళ్లు. వాళ్లననుమానిస్తే కళ్లు పోతాయి!"

"మీ తెలివికి సంతోషిస్తున్నాను"

"అదే నాకు టెన్ థవుజెండ్స్"

"లేకపోతే మీ దగ్గర వేరే టెన్‌థవుజెండ్స్ వుంటాయి అని నేననుకోవటం లేదు!"

మా ఆవిడకు కోపం వస్తే నాకు తెలిసిపోతుంది. వెంటనే అనునయానికి దిగాను. ఆ విషయంలో నేను శ్రీకృష్ణుడి అనుయాయిని. మా ఆవిడ మాత్రం సత్యభామలా వామపాదం వాడదు. ఏది అందుబాటులో వుంటే అది వాడ్తుంది.

"నువ్వైతే పెర్సిస్ కంభట్టా అంత అందగత్తెవు

కనక నిన్ను మీ క్లాసబ్బాయిలో, మరొకళ్లో ప్రేమించి వుండవచ్చు. వాళ్లని నువ్వు కాదని, నన్ను పెళ్లాడటం నాకు మన్ననే! కాని నాలాంటి ఓ అనామకుడిని ఎవరూ ప్రేమించరు నువ్వు తప్ప. ఆ విషయం అడి గిన వెంటనే ఒప్పుకోలేకపోయాను. నీకో ఉదాహరణ చెప్తాను, విను. విని నాకెంత సీనుండేదో అంచనా వేసుకో.

నేను 1954-56ల మధ్య శ్రీమతి అంకితం వెంకట భానోజీరావు సతీమణి కళాశాలలో ఇంటర్‌మీ డియట్ చదివాను. ఆ కాలేజీలో చేరిన వాళ్లందరిలోకి ఎస్.ఎస్.ఎల్.సిలో ఎక్కువ మార్కులు వచ్చిన స్టూడెంట్‌కి సర్ సి.వి. రామన్ తండ్రిగారైన చంద్రశే ఖర్ గారి పేరుమీద ఓ పురస్కారం ఇచ్చేవారు. అది అందరూ నాకే వస్తుందనుకొన్నారు. కాని దూసి రామారావనే శ్రీకాకుళం అబ్బాయి దాన్ని తన్నుకుపో యాడు. (నాలుగోసారి). ఇది ఎందుకు చెప్తున్నానంటే ఐ ఆమ్ ఎ వెరీగుడ్ స్టూడెంట్. ఆపైన 1955-56వ సంవత్సరంలో ఆ కళాశాలలో మొట్టమొదటిసారి డ్రమెటిక్ అసోసియేషన్‌కి ఎన్నికలు పెట్టారు. దానికి కార్యదర్శిగా నేను ఎన్నికయ్యాను, నేను మంచి స్పీకర్ని కూడా అవటంచేత. నేను నిజమే చెప్తాను. అబద్ధం చెప్పను అని ప్రమాణం చేసి వుండడం వల్ల నా గురించి నిజాలే చెప్పాలని చెప్తున్నాను కాని ఇది స్వంత డబ్బా కాదు. అప్పుడు మా క్లాసులో వడ్డాది ఉమామహేశ్వరి (ఆ తరువాత ఉమా రామారావు పేరుతో ప్రఖ్యాతిపొందిన) నర్తకి వుండేది. గొల్లపూడి మారుతీరావు అనే నటుడుంటేవాడు. కింది క్లాసులో సుమతి (ఆ తరువాత కౌశల్) అనే నర్తకి అత్తిలి కృష్ణా రావు అనే నటుడు వుండేవారు. ఆ టైములో నాట్య సంఘ కార్యదర్శి అంటే ఎంత గొప్ప! నేను చుక్కల్లో చంద్రుడిని అనుకొనేవాడిని.

ఈమధ్య ఉమారామారావు గారు తారసపడ్డ ప్పుడు "ఏమండీ గుర్తున్నానా?" అని అడిగాను. ఉండక ఛస్తానా అన్న ధైర్యంతో. ఆవిడ "సారీ అండీ.నా క్లాస్‌మేట్స్‌లో గొల్లపూడి గుర్తున్నాడు" అని గాలి తీసేసింది.

అప్పుడావిడకి నీకు ఇప్పుడు చెప్పిన విషయా లన్నీ గుర్తు చేశాను. దానికి ఆవిడ, ఆరు సారా కథల్లో ఓ పాత్ర ఓ జూనియర్ లాయర్ని పోలీసోడు కేసు తేల్చేసినాడా?" అని అడిగి అతని హర్ట్ లుక్‌కి కొంచెం నొచ్చుకొని నువ్వు బాగానే శోధించావు కదా!" అంటుంది, ఆవిధంగా.

"నువ్వూ నా క్లాసులో వుండే వుంటావు. అల్లాగే స్టేజి మీద కూడా వుండే వుంటావు. నువ్వు తెరలు లాగటంలో బిజీగా వుండి వుంటావు. నేను గమనించి వుండను. ఏమీ అనుకోకు" అంది.

"అదీ మన స్టేటస్. నేను మగపిల్లల హైస్కూల్లో చదువుకొన్నాను. ఆపైన ఇంజనీరింగ్ డిగ్రీ చదివాను. ఆరోజుల్లో ఇంజనీరింగ్‌లో ఆడపిల్లలుండేవారు కాదు. నాకు ఆడపిల్లలు క్లాస్‌మేట్స్‌గా వున్న భాగ్యం ఒక ఇంటర్లోనే కలిగింది. ఇంటర్‌లో నేను బుద్ధిగా చదువుకొంటూ వుండేవాడిని - ఆ కారణంగానే నన్ను ఏ ఆడపిల్లయినా గుర్తుంచుకొనే సీన్ లేదు. ఇదంతా నిజం, నన్ను పదిహేడుమంది ప్రేమించార న్నది అబద్ధం" అంటూ మా ఆవిడకి నా విషాద గాథ వినిపించాను.

విద్యార్థిగా ప్రేమించలేకపోయిన నేను, ఎమ్‌టెక్ చదువు, ఉద్యోగం ఇచ్చిన భరోసాతో మా ఆవిడని రెండు రోజులపాటు ప్రేమించి, మూడో రోజున 143 అంటూ ఆమెకి చెప్పేశాను. ఆమె తొందరపడి 'యస్' అంది. అదేఈనాటి అపార్థాలకి కారణం.

నాకు ముళ్లపూడంటే ఆరాధనా భావం అని, ద్రోణాచార్యుడి పట్ల ఏకలవ్యుడికున్న భక్తి కంటే నా భక్తి ఓ బొటనవేలుడు మాత్రమే తక్కువని మీకు చాలాసార్లు చెప్పే వుంటాను. ఆయన వ్రాసిన రాధా గోపాలం కథలు చదివి ఇన్‌స్పైర్ అయి ప్రేమనే తియ్యని బాధను వివరిస్తూ శకుంతలని నాయిక చేసి చాలా కథలు వ్రాశాను. అవి అచ్చు కూడా అయ్యాయి.

"అత్తగారూ! ఆ శకుంతలెవరు?"

అంటూ మా అమ్మని, ఆవిడ బతికున్నంత కాలం మా ఆవిడ వేధిస్తూ వుండేది. ఆవిడకి మాత్రం ఏం తెలుసు - విజయలక్ష్మి శకుంతలని.

"అదీ మన స్టేటస్. నేను మగపిల్లల హైస్కూల్లో చదువుకొన్నాను. ఆపైన ఇంజనీరింగ్ డిగ్రీ చదివాను. ఆరోజుల్లో ఇంజనీరింగ్‌లో ఆడపిల్లలుండేవారు కాదు. నాకు ఆడపిల్లలు క్లాస్‌మేట్స్‌గా వున్న భాగ్యం ఒక ఇంటర్లోనే కలిగింది. ఇంటర్‌లో నేను బుద్ధిగా చదువు కొంటూ వుండేవాడిని - ఆ కారణం గానే నన్ను ఏ ఆడపిల్లయినా గుర్తుంచు కొనే సీన్ లేదు. ఇదంతా నిజం, నన్ను పదిహేడుమంది ప్రేమించారన్నది అబద్ధం" అంటూ మా ఆవిడకి నా విషాద గాథ వినిపించాను.

మా అమ్మ నా 55వ ఏట చనిపోతూ నన్ను దగ్గ రకు పిలిచి "ఆ ప్రేమకథలేవో విజయమీదే వ్రాయరా!" అని సలహా ఇచ్చింది. ఆ సాక్ష్యాన్ని మీరు వెరిఫై చెయ్యాలని ప్రయత్నించరనుకొంటాను. నేను ప్రేమకథలు వ్రాయటం మానేసి అప్పటికి రమారమి 15 సంవత్సరాలైంది, మా ఆవిడ నన్ను అనుమానిం చటం మొదలుపెట్టి రమారమి అన్నే సంవత్సరా లైంది. మా అమ్మ ఆ మాటలని దేవులపల్లి కృష్ణశాస్త్రి గారి తల్లంత గొప్పదైపోయింది. ఆవిడ కూడా "ఆ పద్యాలేవో చక్కగా కోడలు మీదే వ్రాసుకోరా ఉషలు ఉగాదులు ఊర్వశులూ ఎందుకురా!" అందిట.

మా ఆవిడ పేరు పెట్టి కథలు వ్రాస్తే, అత్తగారికి ఆవడలు చెయ్యటం రాదని, మా మావగారు నాకు వాచీ అయినా పెట్టకపోతారా పెళ్లిలో అనుకొన్న ప్పుడు పెట్టకపోయారని, మా బావమరిది కారు నేను చాలాసార్లు తొయ్యాల్సి వచ్చిందని, మా వదిన గారు ఆ రౌడీని పెళ్లి చేసుకోవద్దని సలహా ఇచ్చారని మీకర్థమైపోదా! పోతే మా ఆవిడ పరువు పోదా! అది పోతే మీ సొమ్మేంపోతుంది. నాకు సుఖశాంతులు పోతాయి కాని.

ఇంతకు మా అమ్మ 'విజయ మీద' అందా 'వి జయ మీదే' అందా అన్న అనుమానం నాకోటి వుండి పోయింది. దేవదాసు సినిమాలో సావిత్రి "తల్లిదం డ్రుల మాటే (ఆఫ్టాల్) దాటా వెరచితివా" అని పాడ్తుంటే మాటా దాటా వెరచితివా అంటే బావుం డును కదా అనుకొనేవాడిని. అల్లాగే మా అమ్మ విజయ మీదే అని వుంటే ఇంకెవరిమీదా కాకుండా ఎక్స్‌క్లూజివ్‌గా అనీ, విజయ మీద అంటే ఆమె మీద కూడా (ఆల్సో) అనీ అర్థం కదా ఏదైనా నేను మళ్లీ ప్రేమకథలు 'మధ్యముడు' తరువాత వ్రాయలేదు. అందుకని విజయ మీదేనో మీదనో వ్రాసే అవసరం పడలేదు.

అయితే నేనెందుకు మానేశానని మీకు సందేహం రావచ్చు. దానికి వివినమూర్తి కారణమా అన్న సందేహం కూడా రావచ్చు. ఆయనే కారణం అన్న నిశ్చితాభిప్రాయం మా ఇంట్లో వాళ్లది. 1984లో ఆయన బెంగుళూరు వచ్చాక ఆయన వ్రాసిన కన్యా నిరీక్షణలో హాస్యం వుందని ఓ ప్రసిద్ధ పత్రిక గుర్తించాక, హాస్యం అంటే ఏమిటి? అన్న విచి కిత్సలో పడ్డ మాటైతే నిజమే కాని ఆయన స్నేహం వల్ల నాలో హాస్యం చచ్చిపోయి, హాస్యం లేకుండా ప్రేమకథలు వ్రాయటం సాధ్యం కాకమాత్రం కాదు. ఎందుకంటే మధ్యముడు కథలో చాలా గంభీరమైన 'వస్తువు' వుంది. అందులో 40 సంవత్సరాల స్త్రీ పురుషుల మధ్య పుట్టిన ప్రేమ వుంది. హాస్యం లేదు. అంచేత ప్రేమకథలు హాస్యం లేకుండా వ్రాయగలం! కాని మానెయ్యటానికి బాధ్యుడు మాత్రం నూకల విశ్వనాథం అనే సహోద్యోగి. ఆ కథ చదివి ఆయన "మీకు మిడిల్ ఏజ్ వచ్చాక మీ కథల్లో రొమాన్సు ముదురుగా వుంది" అన్నాడు. అంటే ఆయన ఉద్దేశం కథలో రొమాన్సు ముదురు జంట మధ్య సాగింది అని అయి వుంటుంది. అంతేకాని "మధ్యవ యస్కుడైన రచయిత రసికుడయ్యాడు" అని కాదను కొందాం. బెనిఫిట్ ఆఫ్ డౌట్ ఆయనకిచ్చి, నేను తీసు కొంటాను.

అంటే వయస్సు పెరిగేకొద్దీ నా కథల్లో నాయకీ నాయకుల వయస్సు పెరుగుతోందన్నమాట. అంటే వయస్సు పెరిగేకొద్దీ మీనా, రంభ వయస్సు వాళ్లతో రొమాన్సే కాకుండా, వాళ్ల రొమాన్సు గురించి వ్రాయటం కూడా కష్టమే. తలలు నలుపులైన తల పులు వలపులూ ముమ్మాటికి కావు.

నాలో ప్రేమ కథలు వ్రాసే శక్తి ఉడగటాన్ని మా ఆవిడ బహుశహ నా ప్రేమ ఉడిగినట్టు భావించిం దేమో అని ఈ క్షణాన్న అనిపిస్తోంది.

"ఓసి నీ యిల్లు బంగారం కాను! ఇప్పటికీ నేను నిన్ను ప్రేమిస్తూనే వున్నాను. తూహై మేరీ శకుం తలా! 60 ఏళ్ల ముసలమ్మల మీద సరసమైన కథలు వ్రాయగలటానికి నేనేమైనా మల్లాది రామకృష్ణశా స్త్రినా? శ్రీరమణనా! భావుకత లేని భౌతికశర్మని. కాంక్రీటు శర్మని. నిన్ను ప్రేమిస్తూనే వుండగలను కాని ప్రేమని వ్యక్తం చేయలేని - పద దరిద్రుడిని" అని నేను మా ఆవిడతో సమయం చూసి చెప్తాను.

మీరూ చెప్పరా!